
చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ గీత


చిన్నారులకు పతంగులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేత సంపత్‌కుమార్

వైభవంగా భోగి వేడుకలు

తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా భోగి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే కాలనీలు, అపార్టుమెంట్లలో భోగి మంటలు వేసి మహిళలు, చిన్నారులు సందడి చేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, ముగ్గుల పోటీలతో ప్రతి వీధిలో సందడి వాతావరణం నెలకొంది. యువత పతంగులు ఎగురవేసి ఉత్సాహంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని సందడి చేశారు.
– ఉప్పల్, మల్కాజ్‌గిరి జోన్ల బృందం


రామంతాపూర్ చిన్నచెరువు గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు


బోడుప్పల్‌లో సందడి చేస్తున్న మహిళలు


చర్లపల్లిలో పతంగులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు


భోగి మంట వేసి సందడి చేస్తున్న ఉప్పల్‌లోని ఓ అపార్ట్‌మెంట్ వాసులు


నాచారంలో భోగి మంటలు వేస్తున్న యువత


గంగిరెద్దుల విన్యాసాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్


పతంగులు ఎగురవేస్తున్న కార్పొరేటర్ సునీతయాదవ్


తన ఇంటి ముందు ముగ్గు వేస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి


చిన్నారులకు పతంగులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి


ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు

నిషేధిత మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు

కుషాయిగూడ: నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు కుషాయిగూడ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుచోట్ల నిషేధిత మంజాను గుర్తించి సోదాలు నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. వారి వద్ద లభ్యమైన చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రమాదకరమైన మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

బీరప్పగడ్డలో..

ఉప్పల్: నిషేధిత గాలిపటాల మాంజాను విక్రయిస్తున్న పంతంగుల షాపుపై ఉప్పల్ పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేసి మాంజాను స్వాధీనం చేసున్నారు. బీరప్పగడ్డలో పలు దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. నిషేధిత మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

క్లుప్తంగా

చీరల పంపిణీ


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

అల్వాల్: అల్వాల్‌లోని హరిదాస మండపం వద్ద శనివారం బీజేపీ నాయకులు సుజాత ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాళ్ల వినయ్, శంకర్, మాధవ్, లక్ష్మణ్, లావణ్య, కృష్ణారెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

బోడుప్పల్: దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని 12వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మకు కల్యాణ్‌కుమార్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో దోమల మందు కొట్టించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దోమల నివారణకు చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలో ఎక్కడైనా చెత్త పేరుకుపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో కలిసి పనిచేస్తాం

అల్వాల్: శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో పాటు మేము సైతం అంటున్నారు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ(ఎస్సీఎస్సీ) కౌన్సిల్ సభ్యులు. సంక్రాంతి వరుస సెలవుల కారణంగా దొంగతనాల నివారణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వలంటరీ సభ్యులు పోలీసులతో కలిసి విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వారు పోలీసులతో కలిసి పెట్రోలింగ్ విధులు నిర్వహించారు.

కేలండర్ ఆవిష్కరణ

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను శనివారం మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానం..

నూతనంగా ఎన్నికైన ఐజీ కాలనీ ఆటో యూనియన్ నేతలు శనివారం మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను వారు సత్కరించారు.

కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



కుషాయిగూడ: చక్రిపురం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను శనివారం సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. కాలనీవాసుల్లో చైతన్యం నింపేందుకు ప్రతి ఏడాది కేలండర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిట్టిబాబు, డాక్టర్ బాబురాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

కుషాయిగూడ: గుడిమల్కాపూర్ కార్పొరేటర్ కరుణాకర్ అకాల మృతిపట్ల చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం కరుణాకర్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. సహచర కార్పొరేటర్ మృతి తనను కలచివేసిందని ఆమె అన్నారు.

అన్నదానం

కాప్రా: అన్నదానం చేయడం గొప్ప విషయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నిర్మల్‌నగర్‌లోని రామాలయంలో స్థానికుడు సికిందర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేవారిని ప్రోత్సహించాలన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం


ఆనంద్‌బాగ్‌లో కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి


రామంతాపూర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

రామంతాపూర్: రామంతాపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇందిరానగర్‌లోని సత్యదేవుని ఆలయం, కేసీఆర్‌నగర్‌లోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలల్లో శనివారం గోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతనాహరీష్, దేవాలయ చైర్మన్లు కక్కిరేని హరీష్, కోట్ల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో..

ఉప్పల్: ఉప్పల్ కరిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కందాటి శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


ఉప్పల్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో..

అల్వాల్‌లో..

అల్వాల్: అల్వాల్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆలయ చైర్మన్ రాజగోపాల్ సంచర్, ఈవో నరేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.